

తాళ్లూరు మండలం, తూర్పు గంగవరంలోని శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలసిన ఆలయ ఈవో కుంటుపల్లి వాసు ఆహ్వానించారు. ఈసందర్భంగా శ్రీ గుంటి గంగ భవాని అమ్మవారి 100వ వార్షికోత్సవ తిరునాళ్ల జాతర ఆహ్వాన గోడపత్రికను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు దారం సుబ్బారావు తదితరులు ఉన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 8 ఏప్రిల్ 2025 పేజీలు 8

# పేదల గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

## ఉపాధి హామీ పథకం లక్ష్యాలను అధిగమించాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎంపిడిఓలను, గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వర్క్ ఫ్రమ్ హెూం సర్వే, సీజిఎస్డబ్ల్యుఎస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు, గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు, గ్రామ పంచాయతీల వర్గీకరణ సర్వే, జియో కోఆర్డినేట్స్ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్







మాట్లాడుతూ మాట్లాడుతూ రానున్న మే 31 నాటికి జిల్లావ్యాప్తంగా 8,839 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యానికి గాను ఇంతవరకు కేవలం 2,664 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తయ్యిందని, ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది. ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పిల్లలు, మహిళల పోషకాహార స్థితిలో మెరుగుదల సాధించడానికి ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రాబోవు మూడు నెలలకు సంబందించి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేయుటకు క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,500 ఫారం పాండ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా ఈ వారం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ఫారం పాండ్ నిర్మాణం పూర్తీ చేసేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ కృషి చేయాలన్నారు. పనులు జరుగు ప్రదేశాల్లో త్రాగునీరు, షేడ్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ ఎస్ ప్యాకెట్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ స్పష్టం చేసారు. సగటు కనీస వేతనం రోజుకు 300 రూపాయలు తగ్గకుండా ఉండేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ వేజ్ సీకర్స్కు అవగాహన కల్పించి పనులు చేయించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటనాయుడు, ఆర్డబ్ల్యూఎస్. ఎస్ఈ బాల శంకర రావు, సిపిఓ వేంకటేశ్వరరావు, పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.





# బాల్య వివాహాలను అరికట్టాలి

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

### జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ప్రజలకు సూచించారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు, చీరాల మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పాత బస్టాండ్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరోగ్య శాఖ ఆరోగ్య కరమైన ప్రారంభం – ఆశాజనక భవిష్యత్తు అనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు. జన్మనిస్తూ ఏ తల్లి చనిపోకూడదని, అదేవిధంగా జన్మిస్తూ ఏ శిశువు మరణించకూడదని అన్నారు. బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని అన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరియైన వయసు రాకముందే వివాహాలు చేసినచో తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గాని, బిడ్డకు గాని ఆరోగ్యపరమైన,ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 21 సంవత్సరాలు, అబ్బాయికి 23 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. సామాజిక కార్యకర్తలు, అంగన్‌వాడి, వైద్య శాఖ సిబ్బంది ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. గర్భం దాల్చిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. రక్తహీనత ఉన్నప్పుడు ప్రభుత్వం అందించే



# ఏపిలో 'పిఎం జనమన్' పథకం అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో పియం జన మన్ పథకం అమలకు చర్య లేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ రాష్ట్రం, ప్రకాశంలో ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం అమలు, పురోగతి, నిధులు, లబ్ధిదారులు, అవగాహన కార్యక్రమాల గురించి ఇటీవల ముగిసిన పార్లమెంట్‌లో సమావేశాలలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్‌కు వివరణ ఇచ్చారు. దేశంలో 75 ఆదిమ దుర్భల గిరిజన సంఘాల ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.యం. జన మన్) పథకాన్ని 15-11-2023 నుండి ప్రభుత్వం అమలుచేయుచున్నదని, పి.యం గతి శక్తి పథకం ద్వారా రాష్ట్రాల ద్వారా గ్రామాలలో నివసించే వీరి జనాభా వివరాలు సేకరించబడుచున్నదని, 28-02-2025 నాటికి వీరు దేశంలో 45,56,773 మంది ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 4,93,932 మంది వున్నారని తెలిపారు. దేశం మొత్తంలో 4.90 లక్షల ఇండ్లు, 8,000 కి.మీ. రోడ్లు, 1,000 సంచార మెడికల్ యూనిట్లు, 18,810 గ్రామాలకు పైపు నీటి సరఫరా, 2,500 అంగన్వాడి భవనాల నిర్మాణం, 500 వసతి గృహాలు నిర్మాణం, 4,543 గ్రామాలకు మొబైల్ టవర్లు, 1,42,133 గ్రామాలకు కరెంటు, కరెంటు లేని ఇళ్ళకు సోలార్ పవర్, 1,000 బహుళార్ధ సాధక కేంద్రాలు మరియు 500 వి.డి.వి.కె.లు ఏర్పాటుచేయడం ఈ పథక లక్ష్యాలని, వీటిని 9 మంత్రిత్వ శాఖలు 11 ప్రాజెక్టుల ద్వారా సాధించబడుచున్నాయని తెలియజేశారు.

## ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి - డివి శివప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ-శ్రమ్ పోర్టల్ లో ఇప్పటి వరకు నమోదు చేసుకోని జొమాటో, అమెజాన్, స్విగ్గి, ఫ్లిప్ కార్ట్ తదితర ప్లాట్ ఫామ్ కార్మికుల కోసం ఈనెల 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రత్యేక నమోదుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు కార్మిక శాఖ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ డివి శివ ప్రసాద్ తెలియజేశారు.ఈ శిబిరాల్లో తమ పేర్లు తప్పక నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఇతర వివరాలకు దగ్గరలో ఉన్న కార్మిక శాఖ కార్యాలయాలలో సంప్రదించాలని తెలియజేశా రు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



రేపల్లె, మేజర్‌న్యూస్: వేసవి సమయంలో పాదచారుల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారం భించారు ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, మంచినీరు చలివేంద్రంలో ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులను శివప్రసాద్ అభినందించారు. స్వచ్ఛ ంద సంస్థలు పట్నంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులకు సూచించారు. కార్యక్రమంలో రేపల్లె పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వర్ బాబు, కార్యదర్శి తడికమళ్ళ బాబి, కోశాధికారి తూనుగుంట్ల రాజేష్, టీడీపీ వాణిజ్య విభాగం కన్వీనర్ ఆలపాటి వేణు గోపాలరావు, మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, పలువురు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కన్నుల పండుగగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం.3 సముద్రాలు ,7 నదుల నీటితో గ్రామంలోని 4 దిక్కుల నుంచి బిందెలతో తీసుకొని వచ్చి భక్తులు అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రం కర్లపాలెం కిరాణా మార్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. పూజా రులు ప్రదీప్ శర్మ,శ్రీనివాస్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ,పంచా మృతాలతో అభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజ,శ్రీసూక్తం, పురుష సూక్తం, నైవేద్యం, హారతి ,మంత్రపుష్పం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిపాటి నాగమల్లేశ్వరరావు, ఉటుకూరి శ్రీనివాసరావు, రాయవరపు సుబ్బారావు, నరేంద్ర, హనుమం తరావు,సామా దుర్గాప్రసాద్,కిషోర్ హేమంత్,జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ వంగర చలమయ్య సిద్ధాంతికి సన్మానం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: యునెస్కో వాస్తు పండిట్ బిరుదాంకితులు,వాస్తు సామ్రాట్ బ్రహ్మశ్రీ వంగర చలమయ్య సిద్ధాంతికి రేపల్లె దేవాదాయ ధర్మాదాయ శాఖ సెక్టార్ శనగవరపు కుమార్ బాబు ఘనంగా సత్కరించారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలోని తాడిపర్తి వారి వీధిలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా వంగర చలమయ్య సిద్ధాంతిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పులిమి దోలా శివకుమార్,దీపాల శివప్రసాద్,దోగుపర్తి గోపాలరావు అవ్వారి వెంకటేశ్వరరావు,జగ్గారపు పాపారావు,నవమి పూజలలో పాల్గొన్న భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికా రులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను అర్జీ దారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధం గా పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని అర్జీదారుల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకొని ప్రభుత్వానికి పంపాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్. భీమయ్య ,జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ అనంత రాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ సమయంలో వ్యాయామం అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: గర్భిణీ సమయంలో వ్యాయామము ఇంటిలోని పనులు చేయడం వలన సాధారణ కాన్పు అవకాశాలు ఎక్కువగా ఉంటా యని ప్రముఖ స్త్రీల ప్రసూతి వ్యాధి నిపుణులు డాక్టర్ శ్వేత సూచించారు. సోమవారం రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పుల వల్ల కలుగు లాభాలు ఆపరేషన్ కాన్పు వల్ల జరుగు అనర్థాలు గురించి అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ 23- 24 సంవత్సరానికి గాను 400 కాన్పులను రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేయడమైనదని అందులో 50 శాతానికి మించి ఆపరేషన్ కాన్పులు చేయడం అనేది జరిగిన దన్నారు. సాధారణ కాన్పు తర్వాత మహిళ త్వరగా తన రోజువారి కార్యక్రమా లను చేసుకొనటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన టువంటి ఆహారము రెగ్యులర్ చెకప్ లు చేయించు కొనడం ద్వారా బిడ్డకు గాని తల్లికి గాని ఏదైనా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఉంటే ముందు గానే పసికట్టి దానికి తగిన చికిత్స చేయుటకు అవకాశం ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ డాక్టర్ సుధాకర్ డాక్టర్ పృథ్వీ గణేష్ డాక్టర్ జీవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన వార్డు అధ్యక్షులు, కమిటీల ప్రమాణ స్వీకారం



రేపల్లె, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభి మానులు రాజకీయాలలో నాయకులుగా ఎదగాలని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం జెండా దిమ్మల ఆవిష్కరణలు వార్డు అధ్యక్షులు, కమిటీల ప్రమాణ స్వీకారం అనంతరం గాదె మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. అభిమానం ఉంటే సరిపోదని నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందించుకోవాలని యువ తను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత రాజకీయా లలో కూటమి ప్రభుత్వానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అనంతరం అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షు లు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 2వ వార్డు అధ్యక్షులు పరిశా రాజు, 3 వ వార్డు అధ్యక్షులు దేవగిరి శంకర్, 4 వ వార్డు అధ్యక్షులు మొగదాసు శ్రీకాంత్, 5 వ వార్డు అధ్యక్షులు ఏపూరి సురేష్, 8 వ వార్డు అధ్యక్షులు మలిశెట్టి సాయి, 10 వ వార్డు అధ్యక్షులు వడ్డి వెంకటేశ్వరరావు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందు సాంబశివరావు వార్డు అధ్యక్షులు, కమిటీ సభ్యులు, లీగల్ సెల్ నాయ కులు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మా స్వశానవాటికకు పట్టా ఇవ్వండి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్టీ యానాదుల స్వశాన వాటికకు పట్టా ఇవ్వాలని ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ,యానాదుల సంఘాల మహా కూటమి అధికార ప్రతినిధి యాకసిరి నరసింహారావు అన్నా రు. కర్లపాలెం లంక ఛానల్ కట్టపై గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ లంక కాల్వ కట్టపై 125 కుటుంబాల వారు గత 4 తరాల నుంచి నివా సం ఉంటున్నామన్నారు.చనిపోయిన వారిని పాత తుంగభద్ర కాల్వ కట్టపై దహన సంస్కారాలు నిర్వహిస్తున్నామన్నారు.గతంలో ఎంపీడీఓ, తహశీ ల్దార్ లు మాకు 25 సెంట్లుకు సర్వే చేసి హద్దులు నిర్ణయించి కేటాయించారు. కార్యక్రమంలో యా కసిరి నాగేశ్వరరావు, కల్యాణి,గోసాని మస్తాన్, చెల్ల చెర్ల శివయ్య, గోసాని తిరుపతమ్మ, చలంచర్ల హైమావతి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామ సచివాలయంలో ఈ నెల 8,9, 10వ తేదీ లలో కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్ నమోదైన కూడా ఆధార్ కార్డు లేనివారు, 5 సంవత్సరాల నుం చి 15 సంవత్సరాలలోపు బాల, బాలికలు, ఇంటి చిరునామా, మొబైల్ నెంబరు, ఫోటో మార్పు కోవాల్సిన వారు, వేలిముద్రలు తద తర వాటికి కోసం ఆధార్ నమోదు చేసుకున్న తరువాత ఒక్కసారి కూడా ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేసుకోని వారు చేయిం చుకోవాలని పంచాయతీ కార్యదర్శి కె.శుభాకర్ తెలిపారు.



## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈనెల 6 వ తేదీన సూర్య దినపత్రిక లో వచ్చిన వార్తకు స్పందిస్తూ నిజాంపట్నం ఇన్చార్జి తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యాలయ ప్రాంగణంలో సోమవారం తాసిల్దార్ తో పాటు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృశ్య కార్యాలయాలకు రానున్న మండల ప్రజల దాహార్తిని తీర్చుటకు ఈ చలివేంద్రాలు ఎంతగానో దోహతి పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆరోగ్యమే విద్యార్థి వృద్ధికి తొలి మెట్టుని ,విద్యార్థులందరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవం తమైన సమాజం కొరకు అందరు కృషి చేయాలి అన్నారు. బాల్యంలో ఏర్పడిన ఆరోగ్యవంతమైన పునాది భవిష్యత్తులో బంగారుబాట వేస్తున్నారు. తాజా ఆకుకూరలు ,కూరగాయలతో మెరుగైన ఆరోగ్యం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఏం. ఇందుమతి. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఉత్పత్తులతో ఆరోగ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రసాయన ఎరువులు ,పురుగు మందులు వాడకుండా పండించిన వ్యవసాయ ఉత్పత్తులతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వచ్చే సోమవారం 15 కేజీల పీఎండిఎస్ కిట్లు అమ్మకాలు చేపడుతున్నా మన్నారు.భూమి సారవంతంగా ఉండాలంటే 59 రకాల పోషకాలు ఉండాలన్నారు.పీఎండిఎస్ కిట్లు ద్వారా నవధాన్యాలను భూమిలో చల్లి ఏపుగా పెరిగిన తరువాత కలియదున్నితే 25 రకాల పోషకాలు అందుతాయన్నారు. వీటిని రైతులు ఉపయోగించుకొని భూమిని సారవంతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్టు రవి శంకర్ రెడ్డి,చేబ్రోలు శామ్యూల్, కొచ్చర్ల భారతి తదితరులు పాల్గొన్నారు.

# క్విస్‌లో ప్రారంభమైన ఐదు రోజుల డ్రోన్ వర్క్‌షాప్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీ, వినియోగంపై ఐదు రోజుల బూట్ క్యాంప్ ప్రారంభమైంది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ఐటీ రూర్కెలా సంయుక్తంగా ఈ క్యాంప్‌ని నిర్వహిస్తున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సౌజన్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలిపారు. రామానుజన్ సెమినార్ హాలులో సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఐటీ మిశ్ర




ప్రొఫెసర్ కౌశిక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కో - ఆర్డినేటర్‌గా ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజి వ్యవహరించగా క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కౌశిక్ కుమార్ మాట్లాడుతూ.. డ్రోన్ టెక్నాలజీ రానున్న కాలంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇలాంటి అవకాశం రావడం మీరందరూ చేసుకున్న అదృష్టం అని, దాన్ని సద్వినియోగ పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించిన మాట్లాడిన డాక్టర్ సుబ్బారావు డ్రోన్ టెక్నాలజీ అనేది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎన్ ఐటీ రూర్కెలా లాంటి పెద్ద ఇన్ స్టిట్యూషన్స్ నుంచి ఇలాంటి వర్క్ షాప్ లు జరగడం మీకు ఎంతగానో ఉపయోగకరం అని అన్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో డ్రోన్ వినియోగం విపరీతంగా పెరిగిందని, విజయవాడ వరదల్లో, పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు డ్రోన్ లు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి వర్క్ షాప్ లను సద్వినియోగం చేసుకుంటామని తెలియజేశారు.

## రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి ఈనెల 9న రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 గంటలకు ఒంగోలులో ప్రకాశం భవనంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జరుగు దిశా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.



## నవమి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపురుపాలెం గ్రామం పద్మనాభునిపేటలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి పందిరి వద్ద జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలలో చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చెపట్టారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, నిర్వహణ ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిశ్చయ తాంబూలాల వేడుకలో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అద్దంకి రోడ్ శ్రీ పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన శుభ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హాజరయ్యారు. ఓబులాపురం వారి నిశ్చయ తాంబూలాలకు హాజరై వెంకట నాగలక్ష్మి - బాలతేజలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, చిన్నా, దారం నరసింహారావులు పాల్గొన్నారు.

## బౌద్ధ బిక్షువులు విశ్వశాంతి మహాహోమం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అన్నవరపాడు శివం శరణాలంలో భౌద్ధ బిక్షువులు సోమవారం పర్యటించారు. జపాన్‌కు చెందిన యుషీ షావోలిన్, శ్రీలంకకు చెందిన బౌద్ధ హీన్‌లు శరణాలయానికి విచ్చేశారు. వారికి శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహా రుద్రాభిషేకం, విశ్వశాంతి కల్యాణం నిర్వహించగా బౌద్ధ భిక్షువులు వాటిలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు.



అనంతరం గోవును శరణాలయానికి దానం ఇచ్చారు. సకల జనుల శ్రేయస్సుకై ఏకాదశ మహా రుద్రాభిషేకం నిర్వహించారు. నాలుగు నిరుపేద కుటుంబాల వారికి వైద్యం, జీవనోపాధి కోసం 40 వేల రూపాయలఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాపట్ల ఆదిలక్ష్మికి 20 వేలు, ఉదరగుడి ఈశ్వరమ్మకి 5 వేలు, పునమిల్లి పురంధేశ్వరికి 10 వేలు, పెద్దినేని రమణకు 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం బౌద్ధ భిక్షువులు ను శరణాలయం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి, నాగరాజు, సురేష్, తిరుమల సులోచన, ప్రసన్నకుమారి, రాజ్యలక్ష్మి, కావ్య, వెంకటరత్నం, సుబ్బులు, తదితరులు పాల్గొన్నారు.



## అమరావతికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల నుంచి రాజధాని ప్రాంతం అమరావతికి ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించాలని కోరుతూ చీరాల నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం చీరాల ఆర్టీసీ డిఎం శ్యామలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ చీరాల నుంచి రాష్ట్ర సచివాలయానికి, హైకోర్టుకు వెళ్ళాలంటే ముందుగా మంగళగిరి కి లేదా గుంటూరు కి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. ఈ ప్రయాణం అనేక వేద ప్రయాసాలతో కూడిన ఉందని దీంతో పాటు సమయం కూడా వృధా అవుతుందని డిఎంకు ప్రతినిధులు వివరించారు. చీరాల నుంచి నేరుగా అమరావతికి బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కనపర్తి రామారావు,చుండూరి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముండ్లమూరు ఎస్ఐగా కమలాకర్



ముండ్లమూరు, మేజర్ న్యూస్: ముండ్లమూరు ఎస్ఐగా కమలాకర్ నియమిస్తూ ఎస్పి ఏఆర్. దామోదర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఒంగోలు విఆర్‌లో ఉన్నారు. ఇక్కడ పనిచేస్తున్న వై.నాగరాజు బాపట్ల జిల్లా బల్లికురవకు బదిలీ అయ్యారు.

## ఘనంగా శ్రీ సూర్య విద్యానికేతన్ 25వ వార్షికోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని మంగమూరు రోడ్డులోని శ్రీ సూర్య విద్యానికేతన్ 25వ వార్షిక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలలో ఉన్న అటువంటి నైపుణ్యత కళలను వెలికి తీయడం వలన వారి భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. శ్రీ సూర్య విద్యానికేతన్ కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సంస్థ ప్రారంభించి 25 సంవత్సరాల అయిందని సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. జడ్పీ కాలనీలోని రెండో బ్రాంచ్ స్కూల్ యాన్యువల్ డే సెలబ్రేషన్ కాలనీవాసులు విద్యార్థిని విద్యార్థులు మధ్య జరుపుకోవడం మాకు చాలా ఆనందాన్నిచ్చిందని అన్నారు మాకు తోడ్పాటు ఇచ్చినటువంటి తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు మా స్కూల్లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పలు పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి, ఉపాధ్యాయులు గుంటూరు రంజిత్ రామాల శ్రీనివాసరెడ్డి, రమణమ్మ. సౌఖ్య, ఝాన్సీ, అనీషా, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను అరికట్టాలి

**మొదటి పేజీ తరువాయి** మందులను వాడుకొని ఆరోగ్యకరంగా ఉంటూ ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా శిశువు జన్మించిన తర్వాత వారికి క్రమం తప్పకుండా మందులను, వ్యాక్సిన్లను సకాలంలో వేయించాలన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత కాలంలో లాగా ఇంటివద్ద ప్రసవాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లికి, పిల్లలకు ఎటువంటి ప్రాణ సంకటం రాకుండా ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం వైద్యశాఖ ఈ విషయానికి పునరంకితం అయిందని, ఈ విషయమై ప్రజలు పూర్తి అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ శలగల రాజశేఖర్ బాబు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల రూరల్ రాజస్థాన్లో దళిత సోదరిపై హత్యకు పాల్పడిన దొషులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలాని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ రాజస్థాన్లో దళిత సోదరిపై హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటన పునరావతం మహిళల సంరక్షణ కు కఠిన చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. దళిత యువతపై అగైత్యానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే.. వారికి కచ్చితంగా శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ గోపికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నజీర్, రహమత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరిని కనక పట్టణంగా చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరిని కనక పట్టణంగా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మున్సి పాలిటి, కనిగిరి మండలం, వెలిగండ్ల మండలంలో ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. శంఖవరంలో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించ బోయే సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శంకు స్థాపన చేశారు. ఈ రహదారి పూర్తి అయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభిస్తాయని ఆయన తెలిపారు. కనిగిరి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 2.50 కోట్లతో నిర్మించ బోయే జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి



శంకుస్థాపన జరిపారు. అలాగే వెలిగండ్లలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 1.49 కోట్లతో నిర్మించే జూనియర్ కళాశాల భవనానికి కూడా శంకుస్థాపన చేశారు. వెలిగండ్ల కేజీబీవి పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం. విద్య, రహదారులు, మహిళల సంక్షేమం వంటి రంగాల్లో మరింత అభివృద్ధికి కృషి కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల

రాచర్ల, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ను స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక తిరునాళ్ల మహోత్సవాలకు గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు, దూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి స్వామివారిని దర్శించుకుని బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం జెపి చెరువు గ్రామస్తులు, రాచర్ల మండల నాయకులు, గిద్దలూరు పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ఈఓ, ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## హొంబలే సినిమా షూటింగ్ ప్రారంభం





కనిగిరి, మేజర్‌న్యూస్: హొస్నా రెడ్డి క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న హొంబలే సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం సోమవారం కనిగిరిలో జరిగింది. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రానికి డి.మహేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ముక్కు వంగారెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియాంకశర్మ, నెగిటివ్ రోల్‌లో సోనియా అగర్వాల్, విలన్‌గా పృథ్వీరాజ్, సపోర్టింగ్ నటులుగా దిల్ రమేష్, చిత్రం శ్రీను నటిస్తున్నారు. ఈ సంసర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షక ఆదరణ పొంది విజయవంతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలియజేశారు. కనిగిరి ప్రాంతంలో సినిమా షూటింగ్ జరపడం సంతోషకరమన్నారు. షూటింగ్ ఎటువంటి అవాంతరాలు లేకుండా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## లక్ష్యం దిశగా పయనించాలి: ఎస్సై




కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యం దిశగా పయనిస్తూ నైతిక విలువలతో కలిగిన విద్యను నేర్చుకున్నప్పుడే సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని సోమవారం నాడు కొమరోలులోని నరేష్ రెడ్డి స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న సందర్భంగా స్థానిక ఎస్సై జక్కుల నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సందీప్ రెడ్డిలు పాఠశాల ప్రగతిని విద్యార్థులు సాధించిన ఘనతను సభ దృష్టికి తెలియజేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పింది ఎప్పటికీ ఎప్పుడూ నేర్చు కుంటూ, క్రమశిక్షణ కలిగి పెరగాలని,అలాగే నైతిక విలువలను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థినిలు 8వ తరగతి నుంచి ప్రభు త్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ గురించిన అవగాహన కలిగి ఉండాల న్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమా లతో అలరించారు. కార్యక్రమంలో ప్రగతి కళాశాల, నరేష్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బౌద్ధ ఆరామాలకు పూర్వ వైభవం తీసుకురావాలి

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: రాష్ట్రంలోనున్న 40 బౌద్ధ స్తూపాలకు ప్రభుత్వం జోక్యం చేసుకొని పూర్వ వైభవం తీసుకురావాలని,జపాన్ బౌద్ధ భిక్షువు యూషీ,శ్రీలంక తెలుగు బౌద్ధ భిక్షువు బోధిహిన్ లు కోరారు.సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో నున్న బౌద్ధ(ఆరామాన్ని) స్తూపాన్ని వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారిరు వురు బౌద్ధ స్తూపం వద్ద ప్రదక్షణ పదం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి, ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిం చారు.అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 40 బౌద్ధ స్తూపాలు ఉండగా ఒక్కొక్క పౌర్ణమి రోజు ఒక్కొక్క స్తూపం వద్ద దీపోత్సవం చేస్తున్నా మన్నారు. ఇప్పటివరకు నాలుగు బౌద్ధ స్తూపాల వద్ద దీపోత్సవాలు నిర్వహించామని తెలిపారు.ఈనెల 12న పౌర్ణమి సందర్భంగా ధనకొండ మండలంలోని చందవరం స్తూపం వద్ద దీపోత్సవం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. నిజమైన సనాతన ధర్మం బౌద్ధం నుంచే ప్రజలకు లభిస్తుం దని,బోధిహిన్ అన్నారు.కోనసీమ అంబేద్కర్ జిల్లా కేంద్రమైన అమలాపురంలో బౌద్ధమత వ్యాప్తి కోసం శాంతి ప్రదేశం నిర్మించ తలపెట్టామని వారన్నారు.ప్రభుత్వం



రెండు లేదా మూడు ఎకరాల భూమి ఇస్తే నిర్మించుకుం టామని, హీనయాన బుద్ధిజం శాఖ నుంచి ఒక లేఖను ప్రభుత్వానికి అభ్యర్థిస్తూ పంపినట్లు వారు పేర్కొన్నారు.ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తమ అభ్యర్థనను మన్నిస్తుందని ఆశిస్తున్నామని ఆ ఇద్దరు బౌద్ధ భిక్షువు లు ఆశాభావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో చిట్టాకుల క్రాంతి సూరిశెట్టి రామారావు తిరుమలశెట్టి ప్రసన్నకుమార్,బచ్చు నవీన్ (పెద్దవరం), రావూరి రాజకుమార్,బండి నాగరాజు,బండారు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## మత్స్యశాఖ సంయుక్త సంచాలకులుగా కె.శ్రీనివాస్‌నాయక్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు గా సోమవారం కె.శ్రీని వాస్ నాయక్ బాధ్యతలు స్వీకరించిన అనం తరం జిల్లా కలెక్టర్ ను సంయుక్త కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా మత్స్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేసి మొక్కను బహుకరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరు పతి జిల్లా మత్స్యశాఖ ఉప సంచాలకులుగా విధు లు నిర్వహిస్తూ పదోన్నతి పొంది బాపట్ల జిల్లా సంయుక్త సంచాలకులుగా బదిలీపై వచ్చారు.

## బాధితుడికి ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి రోడ్డుపాలైన అగ్ని బాధితుడు రాచూరి సాంబయ్యకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అతిథి సహాయం అందజేసినట్లు అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం కాలనీలో నివసిస్తున్న సాంబయ్య పూరిల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడ ంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సభ్యులు బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు నరాల శెట్టి నాగరాజు యాసం రాజా రమేష్, బీమా కోటేశ్వరరావు, గరిగంటి సుబ్బారావు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అభివృద్ధికి కృషి చేయండి: మాజీ ఎమ్మెల్యే కదిరి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో వైసిపి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి నాయకత్వంలో వైసిపి అభివృద్ధికి కష్టపడి పనిచేసి ప్రతిఒక్కరు అండగా నిలబడాలని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు,కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ అన్నారు. సోమవారం మండలకేంద్రమైన సి.ఎస్.పురంలోని ఆర్ యం యస్ కళ్యాణ మండపం నందు కార్యకర్తల సమావే శం జరిగినది. ఈ సందర్భంగా ముందుగా మండల వైసిపి అధ్యక్షుడుగా మల్లికార్జునరెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం కదిరి బాబురావు, దద్దాల నారాయణ మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ప్రతిఒక్కరికీ పార్టీ అండగా ఉంటున్నట్లు మండలంలో వైసిపి అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వైసీపీ ప్రభుత్వం పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డిని కదిరి, దద్దాల, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే



కదిరిబాబురావు, వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ, వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మిత్తికేల గురవయ్య, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్,కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి గోవర్ధనరెడ్డి, వైసిపి మండల నూతన అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి,వైసీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి,దుగ్గిరెడ్డి జయరెడ్డి,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందితో గృహాల సర్వే పూర్తి చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామ, వార్డు సచివా లయాల సిబ్బంది ద్వారా చేపట్టిన సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని గ్రామ, వార్డు సచివాలయాల రాష్ట్ర కార్యదర్శి, ఆర్‌టిజిఎస్ సీఈవో కె.భాస్కర్ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జరు గుతున్న సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం అమరావతి నుంచి రాష్ట్ర కార్యదర్శి వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గృహాల సర్వేలో లక్ష్యాలు చేరుకోవాలని రాష్ట్ర కార్యదర్శి తెలిపారు. వర్క్ ఫ్రం హోమ్ కింద పనిచేయడానికి ఎంతమంది యువత ఆసక్తిగా ఉన్నారనే అంశంపై దృష్టి సారించాలన్నారు. సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటా సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను సర్వే వివరాలలో నమోదు చేయాలన్నారు. తద్వారా నకిలీలు అరికట్టవచ్చన్నారు. సర్వే ప్రక్రియలో ప్రతి గృహానికి ఒక ఐడి నెంబర్ కేటాయిస్తే పొరపాట్లు జరిగే అవకాశం ఉండదన్నారు. ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులందరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా వచ్చేలా నమోదు చేయిం చాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోతే తక్షణమే జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సిబ్బందిని జనరల్ పర్పస్ సచివాలయాల గ్రూప్ గా ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు. మన మిత్ర సర్వే అవగాహన కార్యక్రమాలపై ఈనెల 15 నుంచి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలను చైతన్య పరచాలన్నారు. ప్రత్యేకంగా బోర్డులు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయాల న్నారు. సర్వేలో సాంకేతిక సమస్యలు, అవాంతరాలు వస్తే తక్షణమే ఫిర్యాదులు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఇన్చార్జ్ పద్మ, డివిఎల్ఓ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి మూల్యాంకనాన్ని పటిష్టంగా చేపట్టాలి

## డిఆర్ఆర్ఎం స్కూల్లో ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని డి.ఆర్.ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈ నెల 3వ తేదీ నుండి మూల్యాంకన ప్రక్రియ జరుగుచున్నది. చీఫ్ ఎగ్జామినర్లు 113మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 680 మంది, స్పెషల్ అసిటెంట్లు 226 మంది, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్ 9మంది మొత్తం 1,028 పరీక్ష పేపర్ల మూల్యాంకన ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. వీరు సుమారు 1,78,218విద్యార్థుల పేపర్లు దిద్దాల్సి వుంటుంది. స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించాలని అలాగే మూల్యాంకన ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎగ్జామ్స్ ఏసీ శివ కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. వృత్తి నైపుణ్యం పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతో ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన పివిఎన్ ఆర్ ప్రైవేట్ గ్రూప్ వారి సౌజన్యంతో 16.03.2025న యర్రగొండపాలెంలో నిరుద్యోగ యువతకై నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరై వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన 32 మందికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతను ఉపాధి వైపు నడిపించేందుకు ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, పివిఎన్ఆర్ ప్రైవేట్ గ్రూప్ సీఈఓ పి. గోపీచంద్, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థుల సేవలో విశ్రాంత ఉపాధ్యాయుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పదవీ విరమణ చెందినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి పారితోషకం ఆశించకుండా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు నిరంతరము శ్రమిస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రాంభూపాల్ రెడ్డి అందరికీ ఆదర్శం. తాను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చెందినప్పటికీ ప్రతిరోజు క్రమంతప్పకుండా గురుకుల పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల లందు పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు. విద్యా రంగంలో రాంభూపాల్ రెడ్డి చేస్తున్న సేవలకు రాష్ట్రంలోని అందరు ముఖ్యమంత్రుల వద్ద ప్రశంసలు పొంది సత్కరింపబడ్డారు.

## దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తాం:కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వం నుంచి అవసరమైన సర్టిఫికెట్లు, సహాయము అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. సోమవారం గ్రీవెన్స్ హాలులో ముగ్గురు ట్రాన్స్ జెండర్లకు ధ్రువీకరణ పత్రాలను ఆమె అందించారు. వినికిడి సమస్య ఉన్న ఒక మహిళకు సహాయపడేలా హియరింగ్ మిషన్ కూడా ఇచ్చారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.


## ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మృతికి ఎస్‌టియు సంఘం సంతాపం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఫతేపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొండ్రు సుధారాణి అకాల మరణం చెందడం పట్ల రాష్ట్రోపాధ్యాయ సంఘం పక్షాన సంతాపం తెలియజేశారు. వీరు గతంలో మార్కాపురం మండలం తూర్పుపల్లిలో ఉపాధ్యాయురాలుగా పనిచేసియున్నారు. అంతేకాకుండా స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా పనిచేసి రాష్ట్రంలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. అంతేకాక జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కూడా అవార్డు పొంది ఉన్నారు. వారి కుటుంబానికి రాష్ట్రోపాధ్యాయ సంఘం తర్లుపాడు మండల అధ్యక్షులు కసెట్టి జగన్ బాబు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## మార్కెట్‌లోకి అధునాతన ఫీచర్‌లతో అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కారు

ఒంగోలు, మేజర్‌న్యూస్: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) సోమవారం అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో భద్రత, సౌకర్యం సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపెట్టారు. భారతదేశపు మొట్టమొదటి సెల్ఫ్, ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ ఎస్‌యువిగా గుర్తింపు పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఇప్పటికే లక్ష వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో ఇప్పుడు ప్రధానంగా మెరుగైన భద్రత ఫీచర్లు జోడించబడ్డాయి. ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తూ 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఇప్పుడు అన్ని వేరియంట్‌లలో ప్రామాణికంగా ఉన్నాయి. అలాగే ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌కు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ జోడించబడింది. సౌకర్యం కోసం 8-వే అడ్జస్టబుల్ పవర్ డ్రైవర్ సీట్, యాంబియంట్ లైటింగ్, క్యాబిన్ లోపల మెరుగైన గాలి నాణ్యత పర్యవేక్షణను నిర్ధారిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ డిస్‌ప్లే జోడించబడింది. సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ 'ఎస్‌యువి' సెగ్మెంట్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మేము మా శ్రేణిని మెరుగు పరుస్తూనే ఉన్నాము. తాజా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ అనేది అత్యుత్తమ సాంకేతికత, అధునాతన భద్రత, ఉన్నతమైన సౌకర్యం అందించాలనే మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయి. కస్టమర్‌లు తమ సమీప టొయోటా డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు లేదా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని తెలియజేశారు.

## వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందే



ఒంగోలు,మేజర్‌న్యూస్: ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా జీవం ఉన్న ప్రతి జీవికి నిరంతరంగా పట్టెడన్నం అందించేందు కోసం నేటి కంప్యూటర్ యుగంలో సైతం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత సామాజిక సమరసత వేదిక కన్వీనర్ శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సమావేశపు హాలులో జరిగిన 'వ్యవసాయం అభివృద్ధి కొరకు రైతులు, రైతు కూలీల సమైక్యత లోగల ఆవశ్యకత' అనే అంశం పై జరిగిన సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బి.వి.ఎస్. పి.ఎం.డిగ్రీ కళాశాల అధినేత బి.సూర్య నారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికముక్కు సుబ్బయ్య, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నిడమానూరి. కళ్యాణ చక్రవర్తి, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తోబాటు బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నలుగురు గంజాయి ముఠా అరెస్ట్

### 4.5 కేజీల గంజాయి స్వాధీనం



సింగరాయకొండ మేజర్ న్యూస్ : అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగున్నర కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సోమవారం సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ గాజుల రాజు అనే ఇంజనీరింగ్ విద్యార్థి చెడు వ్యసనాలకు బానిసై మత్తు పదార్థాలను అక్రమంగా విక్రయిస్తూ జల్సాలు చేస్తున్నాడు. ఇందులో భాగంగా రాజు ఒరిస్సాకు చెందిన ఇద్దరు మిత్రులతో కలిసి అక్రమంగా ఒరిస్సా నుండి గంజాయిని తీసుకువచ్చి ఒంగోలు చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఇదే తరుణంలో సోమవారం మధ్యాహ్నం గంజాయిని ఒరిస్సా ప్రాంతం నుండి టంగుటూరు టోల్గేట్ వద్దకు తీసుకువచ్చి, రాజు ఇద్దరు స్నేహితులు కాళహస్తి చెందిన మరొక వ్యక్తితో కలిసి గంజాయిని నలుగురు పంచుకొనుటుండగా పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నాలుగున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ముద్దాయిలను కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ హాజరత్తయ్య తెలిపారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హాజరత్తయ్య, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా పెద్ద దోర్నాల లోని గవర్నమెంట్ హాస్పటల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వారి ద్వారా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నోటి క్యాన్సర్‌పై అవగాహన, ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ టి వైద్య సంజీవ్ ఆధ్వర్యంలో జరిగింది. సూపరింటెండెంట్ డాక్టర్ సంజీవ్ మాట్లాడుతూ అందరూ నోటి క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే పంటి డాక్టర్ కళా సంధ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నూట శుభ్రత పాటించాలని తెలియజేశారు. అలాగే డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరూ మంచి పౌష్టిక ఆహారం తీసుకుని ధూమపానానికి దూరంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మెర్సీ ప్రియాంక, హెడ్ నర్స్ ఎలిజబెత్, ఆరోగ్య మిత్ర మందగిరి చంద్రశేఖర్, ఫార్మాటిస్ట్ పిచ్చి రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, దోర్నాల మండలం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, సచివాలయం హెల్త్ వర్కర్స్, ఆశా వర్కర్స్, హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చైతన్య వివాహ వేడుకలో వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐపిఎం డైరెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఆఫీసు సబార్డినేట్ చైతన్య కుమార్ వివాహ వేడుక సోమవారం గుంటూరులో ఎన్జీవో కల్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్రఅధ్యక్షుడు వినుకొండ రాజారావు, కార్యవర్గ సభ్యులు జయప్రకాష్, లక్ష్మి, శివకుమార్, అఖిల్,మల్లిక్, నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, వెంకట్రావు, సీనియర్ అనలిస్ట్ విజయ్ కుమారి, జయలక్ష్మి, ధనలక్ష్మి, రమణమ్మ రాజశేఖర్,డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్, డాక్టర్ శారద, ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కె.ప్రవీణ్ కుమార్, అజయ్‌బాబు, ఐపిఎం ఇంచార్జ్ రాష్ట్ర జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు నూతన జంటను ఆశీర్వదించారు.

## రిటైర్డ్ ఉద్యోగిని పరామర్శించిన ఎమ్మెల్యే



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గౌతవరం గ్రామంలో రిటైర్డ్ ఉద్యోగి, తెలుగుదేశం సీనియర్ నాయకులు బాకీ నరసింహారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం వారి నివాసానికి వెళ్లి, వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అధైర్య పడకుండా సమయానికి ఆహారం తీసుకొనుచూ, మెడిసిన్ వాడాలని సూచించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్ స్థానిక నాయకులు కూడా వారిని పరామర్శించారు.

## వర్షాలకు దెబ్బతిన్న పైర్లు పరిశీలన



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ అధికారి జెడ్ మెర్సీ మాట్లాడుతూ నిన్న కురిసిన అకాల వర్షాలు ఈనెల 3తేదీన కురిసిన అకాల వర్షాలకు బేస్తవారిపేట మండలంలోని బసినేపల్లి, ఎంపీ చెరువు, పివిపురం, పూసలపాడు, మోక్షగుండం గ్రామాలలో మొక్కజొన్న పైరు దెబ్బతిన్నదని తెలియజేసినారు. మండలంలో మొత్తం 446 ఎకరాలు మొక్కజొన్న పేరు దెబ్బతిన్నదని పై అధికారులకు ప్రాథమిక నష్ట నివేదికలు పంపించడం జరిగి ందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, గిద్దలూరు సాంకేతిక వ్యవసాయ అధికారి షేక్ బాషా, మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ, రైతు సేవ కేంద్రాల సిబ్బంది వై.వెంకటలక్ష్మి, ఎన్.రామేశ్వరి, ఎం.బాలకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ పి రమణారెడ్డి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకములు సోమవారం పంపిణీ చేశారు. 2025 –26 అకాడమిక్ విద్యా సంవత్సరం నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇదివరకు ఎన్నడూ లేని విధంగా కళాశాల ప్రారంభించిన రోజే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం వారు అందించినటువంటి పాఠ్య పుస్తకములు నోట్ పుస్తకములు పంపిణీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ హైస్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రాచర్లలోని మోడల్ హై స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ సుధాకర్ రావు,సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మే నెల 22వ తేదీ లోపు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, గ్రూపులలో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారని కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓసి, బిసి, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు దరఖాస్తు ఫీజు చెల్లించాలని అన్నారు. పదవ తరగతిలో వచ్చిన మార్పులు ఆధారంగా, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9542878916, 9502335251, 9177672171 సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి తిరునాళ్ల



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లిలో గల సువర్చాలా సమేత శ్రీ ప్రసన్నంజనేయ స్వామి తిరునాళ్ల సోమవారం వైభవంగా జరిగింది. వేకువజా మునుండే భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వివిధ కుల సంఘాల సత్రంల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా మూడు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. రాజంపల్లి టిడిపి నాయకులు ఒక విద్యుత్ ప్రభను పొదిలి మండలంలోని కుంచెపల్లి గ్రామస్తులు టిడిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ, వైకాపా ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు.స్వామి వారిని వివిధ రకాల పూలు, తులసి మాలతో అలకరించారు. దేవాలయంను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలకరించారు. తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ యం.మురళీ తెలిపారు. దర్శి డి.ఎస్.పి లక్ష్మి నారాయణ ఆదేశాలు మేరకు దర్శి సిఐ వై.రామారావు ఆధ్వర్యంలో 80 మంది సిబ్బందితో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మురళీ తెలిపారు.

## అక్రమ పట్టాలు రద్దు చేయాలి: కార్మిక సంఘం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: అక్రమ పట్టాలు రద్దుచేసి అర్హులైన పేదలందరికీ భూములు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూమిని పంచాలని, బినామీ పట్టాలు రద్దు చేసి స్థానికంగా ఉన్న పేద కుటుంబాలకు భూములు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ హాజీపురం మిట్టపాలెం గ్రామాల పరిధిలో 550 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకొని తిరిగి పేదలకు పంచే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి కత్తి యోబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జి.రాములు, గాలిమోట్ యేసేబూ, కత్తి కొండయ్య, సామెల్, గోన స్వర్ణ, జి. పుష్ప, నిర్మల, జ్యోతి, మరియమ్మ, నవమ్మ, ఎలిసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పథకాలు వివరించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు టిడిపి కుటుంబ సారథులు నియమిం పబడే వారు గ్రామాల్లో ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు టిడిపి కుటుంబసారథుల నియామకంపై నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగయ్య, పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా టిడిపి కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలు పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, విద్యారంగ, పారిశ్రామికరంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, మెగాడియస్సీ ప్రకటన, అమలుచేస్తున్న ఇతర సంక్షేమ పథకాలును కుటుంబ సారథులు ఇంటింటికి తిరిగి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెం గయ్య, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు



కనిగిరి, మేజర్‌న్యూస్: బంగారు బాల్యం, వాటర్ బెల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కెఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశీపురం, కాశిరెడ్డి నగర్, దేవాంగ నగర్,టకారి పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు. వాటర్ బెల్ కార్యక్రమం విజయవంతం చేయాలంటే, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ నీరు త్రాగడం అవసరాన్ని గుర్తించి, ప్రతి గంటకు ఒకసారి నీరు తాగే అలవాటును అలవరుచుకోవాలని కెఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మావతి, ఉపాధ్యాయులు ఈ.శైలజ, వి.కల్పన, ఎస్కె కరీమున్నిసా బేగం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 2.30 కోట్లతో 7 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజక వర్గంలో ఏడు నూతన కమ్యూనిటీ హాల్స్ నిర్మించనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందుకుగాను 2కోట్ల 30లక్షలు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో కొరిశపాడు మండలంలో ప్రాసంగులపాడు, పమిడిపాడు, అద్దంకి లో కుంకుపాడు, మోదేపల్లి, పంగులూరు మండలంలో భూదవాడ, బల్లికురవ మండలంలో కొమ్మినేనివారి పాలెంలో ఎస్సీ వర్గానికి..అలాగే సంతమాగులూరు మండలం కొమ్మాలపాడులో కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు.



## ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు నిధులు కేటాయించాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కంభంపాడులో గల శ్రీరామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిధులు కేటాయించాలని ఎన్ఎస్‌పి ఎస్ఈ వరలక్ష్మికి నీటి సంఘము అధ్యక్షులు ఉన్నం పరి పూర్ణ వినతిపత్రంను అందచేశారు. 1987లో అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న జయప్రకాశ్ నారాయణ గుండ్లకమ్మపై ఎత్తి పోతల పథకం ఏర్పాటు చేశారని ఈ స్కీమ్ ఆయకట్టు పరిధిలో 350 ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారని పరిపూర్ణ తెలిపారు. మూడు సంవత్సరాలు నుండి నిరూప యోగం ఉండటంతో పైప్‌లైన్‌లో లీక్‌లు ఏర్పడ్డాయని, మోటార్‌లు తుప్పు పట్టి పనిచేయటం లేదని ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. నిధులు కేటాయించి మారమ్మతులు చేయించాలని ఎస్ఈని కోరారు. ఎస్ఈని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మోదేపల్లి డిసి అధ్యక్షులు కంచుమాటి శ్రీను, చాగంటి రాంబాబు కలిశారు.

## సిసి రోడ్లు ప్రారంభోత్సవం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నియోజకవర్గ టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని ప్రజ్ఞం పంచాయతీ చెక్క వారి పాలెంలో నూతనంగా నిర్మించిన రో 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, టిడిపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, నీటి సంఘాల అధ్యక్షులు రాగం కళ్యాణ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి ధ్వజస్తంభం తొలగింపు ప్రత్యేక పూజలు




అద్దంకి, మేజర్‌న్యూస్: ఆలయ ధ్వజస్తంభం తొలగింపుకు ముందుగా సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ రాతి ముఖ మండపం పనులు పూర్తయి మే 19వ తేదీన కుంబాభిషేకం జరగనుంది. అదే రోజు నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ధ్వజ స్తంభాన్ని తొలగించేందుకు ముందుగా జరిగే పూజా కార్యక్రమాలలో దాత శంకరా రెడ్డి కుటుంబ సభ్యుల పాల్గొన్నారు. వేద పండితులు వంగల హరిశంకరావధాని, ప్రధాన అర్చకులు కోటా లక్ష్మీనారాయణ, ఎస్ ఎస్ ఆర్ ఆచార్యులతోపటు తిరుమల నుంచి వచ్చిన నలుగురు రిత్విక్‌లు యాగం, హెూమం నిర్వహించారు. మంగళవారం ఉదయం రెవెన్యూ పోలీస్ దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి అనంతరం ధ్వజ స్తంభాన్ని తొలగించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎం తిమ్మా నాయుడు తెలిపారు.



## మాజీఎమ్మెల్యే కదిరిని సత్కరించిన వైసిపి నాయకులు

సిఎస్ పురం,మేజర్ న్యూస్: సోమవారం సిఎస్ పురంలో జరిగిన మండల వైసిపి విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావును వైసిపి ఇంచార్జి దద్దాలనారాయణను మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మండల వైసిపి అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డికి పలువురు అభినందనలు తెలిపి సమావేశానికి వచ్చినందుకు మాజీఎమ్మెల్యే కదిరిబాబు రావుకు నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కదిరిబాబురావు,దద్దాల నారాయణను సత్కరించిన వారిలో వైసిపి అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైసిపి జిల్లాప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, తోటఅశోక్, మండల వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుములను సన్మానించిన కంభం ఏఎంసి చైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి




గిద్దలూరు మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని, కంభం ఏఎంసి చైర్మన్ గా ఎన్నికైన పూనూరు భూపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను గుర్తించి ఈఅవకాశం కల్పించిన ఎమ్మెల్యేకి, తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయటానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కొనకొనమిట్ల, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి మండల వైసీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ లకు గజ మాలతో సత్కరించి, బొకే అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల వేయి కాంతుల చిరునవ్వులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. బూచేపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి, మంగాపురం సర్పంచ్ బేత ప్రకాష్ రెడ్డి, మునగపాడు సర్పంచ్ పారేపల్లి నబి, గనివనిపాడు సర్పంచ్ లక్ష్మీ వెంకటేశ్వర్లు, నర్రావుల పెద్దిరెడ్డి ఉన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం







చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక చీమకుర్తి మెయిన్ రోడ్డు నందు గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు చైత్ర శుద్ధ నవమి ని పురస్కరించుకొని శ్రీ సీతారామ స్వాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం ఎదురుకోల మహోత్సవం అనంతరం కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా అర్చక స్వాములవారు నిర్వహించారు . ఈ సందర్భంగా దాతలు శ్రీమతి బూచేపల్లి నాగలక్ష్మి మరియు దేవస్థాన కమిటీ అధ్యక్షులు పుత్తూరు ఆంజనేయులు తదితర వ్యక్తులు పీటల మీద కూర్చుని స్వామివారికి సంభక్తికంగా కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో పులిపాటి సాంబశివరావు, నారాయణ వెంకట్రావు, బి.పవన్ కుమార్, వి.వెంకట నరేష్ మరియు కమిటీ సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ అందించడం అభినందనీయం




పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక పాఠశాలకు దాతలు సుమారు 70 వేల రూపాయలు విలువైన ఫర్నిచర్‌ని అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. చీమకుర్తి ఏపీ గ్రానైట్ మిడ్ వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాలకు మూడు బీరువాలు, నాలుగు టేబుల్, ఐదు ఎస్ టైప్ కుర్చీలు, ఐదు ప్లాస్టిక్ కుర్చీలను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి దాతలు దాతలు సహకరించడం అభినందనీయమ న్నారు. ఈ సందర్భంగా కంపెనీ దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ గ్రానైట్ మిడ్ వెస్ట్ కంపెనీ జనరల్ మేనేజర్ నతానియల్, పీవో శివ ప్రసాద్ రెడ్డి, మేనేజర్ జగదీష్, గ్రామ సర్పంచ్ ఏసేబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.వసంతకుమార్, క్లస్టర్ హెచ్‌ఎంసి ఇంచార్జి సుబ్బయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఏపి మెడికల్ కౌన్సిల్ నెంబర్ స్వర్ణగీతకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు




పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది వెంకటేశ్వర్లు దంపతులను వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనార్టీ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ షాహిద్, ఖలేషా, మహబూబ్ బాషా మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం స్వర్ణ గీత దంపతులకు శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

## నిఖాలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు మేజర్‌న్యూస్: పట్టణంలోని షాదీఖానా"లో కోటగడ్డ వీధికి చెందిన షేక్ దస్తగిరి సాహేబ్ కుమార్తె నిఖా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తహసిల్దార్ కార్యాలయానికి నాలుగు కంప్యూటర్లు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి తహశీల్దారు కార్యాలయంనకు రోజు వారి వచ్చే వివిధ రకాల అప్లికేషన్లను పరిష్కరించటానికి కంప్యూటర్లు కొరతగా ఉన్న విషయంను కె.వి పాలెం గ్రామవాసి ఎన్‌ఆర్‌ఐ నల్లూరి వెంకట శేషయ్య దృష్టికి తీసుకెళ్లగా, వారు తక్షణమే స్పందించి వారి ట్రస్ట్ నల్లూరి ఫౌండేషన్ ద్వారా సోమవారం నాలుగు కంప్యూటర్లను తహసిల్దార్ బ్రహ్మయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు పట్టణ టిడిపి అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందిమల్ల గంగాధర్, నాయకులు కాట్రగడ్డ రమణయ్య, రావిపాటి వెంకట రాంబాబు, రామినేని యోగయ్య ,వేల్పుల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకట నారాయణ కె.వి పాలెం సర్పంచ్ బక్కా శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి

### ఒంగోలు కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ బిఆర్ గౌస్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదోడి ఆరోగ్యానికి రాష్ట్రంలో భరోసా లేదని, పేరుకే రైజింగ్ స్టేట్ కాని వైద్య సేవలకు దిక్కు లేదని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బిఆర్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కి రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం సిగ్గుచేటని, వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలిపించి, తక్షణం వైద్య సేవలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని బిఆర్ గౌస్ డిమాండ్ చేశారు.

## ఐదు శాతం ఇంటి పన్ను తగ్గింపుతో బారులుతీరిన పట్టణ ప్రజలు

గిద్దలూరు మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన రెండు ప్రత్యేక కౌంటర్ల నందు ఐదు శాతం ఇంటి పన్ను తగ్గింపుతో పన్ను చెల్లించుటకు పట్టణ ప్రజలు బారులు తీరి ఉన్నారు నగర పంచాయతీ వారు వారికి ఎప్పటికప్పుడు మంచినీటి ఏర్పాటు ఎవరు నిలబడకుండా కుర్చీల, మరియు ఎండ పడకుండా షామియానా ఏర్పాటు చేసి ఉన్నారు పన్ను కట్టుటకు పట్టణ ప్రజలు సుముఖంగా ఉన్నందుకు వారికి కమీషనర్ ఐ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపినారు అలాగే ఇంటి పన్నుపై 5% తగ్గింపు అవకాశం ఈనెల చివరి వరకు మాత్రమే ఉంటుందని పట్టణ ప్రజలు ఈ సువర్ణవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఐ శ్రీనివాసులు వారు ఒక ప్రకటనలో తెలిపారు పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు లేకుండా నగర పంచాయతీ వారు ఏర్పాటు చేసిన వసతులపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తపరిచినారు



## జిల్లా పోలీసు 'మీకోసం'కు 92 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 92 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్‌స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం



చీమకుర్తి, మేజర్‌న్యూస్:పట్టణంలోని తూర్పుపాలెంలోని సీతారామ స్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. కల్యాడాను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరైనారు. కళ్యాణాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి, పూర్ణచంద్రరావు దంపతులు, గోర్ల చిన్న ఓబులేశు, మౌనిక దంపతులు, సింగనేని శ్రీనివాసరావు, అంజమ్మ దంపతులు సీతారాముల కళ్యాణం జరిపించారు. ఆలయ పూజారి వాసి పెద్ద వెంకటేశ్వర్లు కళ్యాణాన్ని వేదమంత్రాలతో ఘనంగా జరిపారు. సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకొని సోమవారం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేసవిలో పశువులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### 'అవగాహన' ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: వేసవిలో పశువులకు ఎలాంటి నష్టమూ జరగకుండా వాటి పోషకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. పశుగ్రాసము, షెడ్డుల నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ దిశగా అవగాహన కల్పించేలా పశుసంవర్ధకశాఖ ప్రచురించిన ప్రత్యేక పోస్టర్లను సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, జిల్లా పశుసంవర్ధక అధికారి కె.బేబీ రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వీడి ప్రజల అర్జీలను పరిష్కరించాలి

**అర్జీదారుల్లో ఆనందం నింపాలి**
**'స్పందన'లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు హెచ్చరిక**





ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మీకోసం' కార్యక్రమంలో వచ్చే ఆర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో బి. చినఓబులేసు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, మాధురి, డిప్యూటి కలెక్టరు పార్ధసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



వెలిగండ్ల,మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో కోటి 49లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బా బాలికల జూనియర్ కళాశాల భవనానికి ఎమ్మెల్యే అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు మంచిగా చదువుకోవాలని విద్యతోనే పురోగతి సాధిస్తారని ఆయన అన్నారు కార్యక్రమంలో మండలంలోని తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, కస్తూర్బా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ శోభాయాత్రలో మాధవప్రసాద్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళగిరి సమీపంలోని శైవక్షేత్ర వ్యవస్థాపక పీఠాధిపతి శివస్వామి అధ్వర్యంలో జరిగిన శ్రీరామ శోభాయాత్రలో నారాయణస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవాడ నగరంలో రామకోటి దేవస్థానం నుండి శివాజికేష్ సెంటర్ ముత్యాలంపాడు ప్రభుత్వ ముద్రణాలయం మీదుగా అజిత్ సింగ్ నగర్ వరకు రామనామ జపంతో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన శోభాయాత్రలో మండలానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండ సీతారాముల గ్రామోత్సవం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీకోదండ సీతారాముల గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా దేవస్థానంలో ప్రత్యేక పూజలుచేసి అనంతరం పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేసిన ట్రాక్టర్ మీద పల్లకి నందు శ్రీకోదండసీతారామ లక్ష్మణస్వాములను ప్రతిష్టించి అనంతరం పూజలుచేసి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామంలో మేళతాళాలు, బాణసంచా పేలుళ్ళ మధ్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువకులు కేరింతలమధ్య భక్తుల శ్రీరామనామస్మరణ చేస్తూ కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు, దేవస్థానం కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే ఆయుష్షు



గిద్దలూరు మేజర్‌న్యూస్: యువ ప్రగతి పథం స్వచ్ఛందసంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు నగర పంచా యతీ పరిధిలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పిల్లలకు సోమవారము నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం శుభ సందర్భం గా మజ్జిక ప్యాకెట్లు మరియు మంచినీటి అవసర ముఖనకు ఉపయగించు వాటర్ క్యాన్ మరియూ పండ్లు బ్రేడ్లు పంపిణీ చేయటం జరిగినది ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆరోగ్యంతోనే ఆనందం సంతోషం కలుగుతుంది మనిషికి ఆరోగ్యం ను మించిన ఆస్తి మరేమీ లేదన్నారు ప్రతి ఒక్కరు ఆరోగ్యం మరియు పరిశుభ్రత పై శ్రద్ధ చూపి వేసవి కాలం అధిక శాతం మంచినీరు రాగి జావా నిమ్మ రసం కొబ్బరి నీరు చల్లని మజ్జిగ పుచ్చకాయలు అధి కశాతం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగుల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిద్దయ్య రత్నం భార్గవ్ నాగరాజు శ్రీనివాసులు సమీర్ కాశయ్య నాయబ్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## పశువుల నీటి తొట్టికి శంకుస్థాపన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరు గ్రామంలో సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టి నిర్మాణానికి మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్ బాబు, డుమా మండల ఏపీవో. వాసంతి, కార్యదర్శి శ్రీనివాసరావు మద్దులూరు గ్రామ టిడిపి అధ్యక్షులు నువ్వుల మీరయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు దాసరి రవి, నన్నూరి నాగేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యానాదులను స్వేచ్ఛగా వేట చేసుకోనివ్వాలి: మేకల ప్రసాద్

బాపట్ల, మేజర్‌న్యూస్: నిరుపేదయానాదులను వేటపాలెం పరిధిలోని కాల్వలలోనూ, మురుగు కాలువలలోను వేట చేసుకొనివ్వాలని కోరుచూ బాపట్ల పట్టణంలో యానాది హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ జరిగింది. సీల్ రోడ్ సెంటర్ కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి సర్కిల్ లో అర గంట పాటు రాస్తారోకో చేసి చేపల వేట చేసుకునే నిరుపేద యానాది మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని వేటపాలెం నుండి వచ్చిన నిరుపే దయానాదులు రాస్తారోకో చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేశారు ఈ ధర్నాలో యానాది హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొట్లూరి లక్ష్మయ్య మాట్లాడుతూ వేటపాలెం ఏరియా పరిధిలో నిరుపేదయానాదులు చేపల వేటను అడ్డుకుంటున్న వారిపై చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేశారు.ఎన్నో తరాలుగా నిరుపేద యానాదులు పంట కాలువలు మురికి కాలువలు, వాగులు, వంకలలో చేపల వేట చేస్తూ జీవించే వారిని లైసెన్సులు లేవనే పేరుతో వేధించడం చేపల వేట చేసుకొనివ్వకుండా అడ్డుకో వడం అప్రజాస్వామి కమన్నారు .ఈ యానాదుల వేటను అడ్డుకుంటున్న మత్స్యశాఖ అధికారులు, సొసైటీల నాయకులు ఎంతటి వారినైనా విచారించి తగు చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని ముఖ్యంగా బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ని కోరా రు. యానాది హక్కుల పరిరక్షణ సమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ శంకర్ మాట్లాడుతూ యానాదుల జీవన హక్కులను కాలరాసే హక్కు ఏ ఒక్కరికి లేదని అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ నిరుపేద యానా దులు కాల్వకట్టలు రోడ్డు మార్జిన్లలో చిన్న చిన్న దొంకలలోనూ నివాసం ఉంటున్నారు. ఈ కార్యక్ర మంలో కొమరగిరి శ్రీను ,పుట్ట వెంకటేశ్వర్లు, కొమరగిరి అయ్యప్ప, సైకం రమేష్ ,చేవూరి వెంకట్రావు ,మల్లవరపు కృష్ణ, పుట్ట వెంకటే శ్వర్లు, కే .శ్రీను, కొమరగిరి అయ్యన్న, చేవూరి వెంకట్ ,బి. ఎస్పీ పార్టీ బాపట్ల నియోజకవర్గ నాయకులు గుదే రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ స్టాండ్ నిర్మూలనపై కలెక్టర్‌కు అర్జీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఇటీవల జరిగిన సైకిల్ స్టాండ్ నిర్మూలనలో వ్యవహరించిన తీరును ఆధారాలతో సహా ప్రజా సమస్య పరిష్కారం వేదికలో బాపట్ల జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించారు సైకిల్ స్టాండ్ నిర్వహకుడు నరావుల వెంకట్రావు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి డిఎస్పి కు సైకిల్ స్టాండ్ వ్యవహారంలో క్రిమినల్ కంటెంట్ కనబడుతుంది దీని మీద విచారణ చెయ్యమని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు సైకిల్ స్టాండ్ నిర్వాహకుడు. ముందుగా జిల్లా ఎస్పీ నీ కలిసి అక్కడ విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని అర్జీ అందించారు సైకిల్ స్టాండ్ నిర్వాహకుడు. వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, బాపట్ల మండలం ఎంపీపీ హరి బాబు, కర్లపాలెం మండల వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, వైసిపి మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి, జోగి రాజాబాబు, సోహిత్ యాదవ్,చల్లా రామయ్య, తన్నీరు అంకమ్మరావు, షేక్ సుభాని, ఎర్రావుల సుబ్బారావు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసూతి విభాగంలో శీతలీకరణ యంత్రాలు ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శాసన సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు సోమవారం ఉదయం బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బాలింతలు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతు న్నామని శాసనసభ్యుడికి తెలియజేయగా ప్రసూతి విభాగంలో ఉన్న నాలుగు శీతలీకరణ యంత్రా లను ప్రారంభించమని సూపరింటెంట్ సిద్ధార్థ్ కు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే చెప్పిందే తడు వుగా యుద్ధ ప్రాతిపదికన శీతలీకరణ యంత్రా లను అందుబాటులోకి తీసుకువచ్చారు డాక్టర్ సిద్ధార్థ్. ఉదయం 11 గంటల నుంచి సాయ ంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంచుతామని ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యం లో అవసరమైతే 24 గంటలు శీతలీకరణ యం త్రాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ హత్యపై విచారణ జరిపించాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ దైవ సేవకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన టంగుటూరులో సోమవారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ దైవ సేవకుల ఆధ్వర్యంలో ప్రవీణ్ పగడాల హత్యపై ప్రభుత్వం విచారణ జరిపించాలనిపురం సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు శాంతియుతనిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు తహసిల్దార్ తో మాట్లాడుతూ దైవ సేవకులు ప్రవీణ్ పగడాల రాజమండ్రి సమీపంలో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందని, అయితే ప్రవీణ పగడాల మృతి అనుమానాస్పదం కాదని, అది హత్యని రాష్ట్రంలోనే దైవ సేవకులు



అనుమానిస్తున్నట్లు తెలిపారు. ప్రవీణ పగడాల మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ పగడాలది హత్యని తేలితే దోషులను కఠినంగా శిక్షించాలని, క్రిస్టియన్స్ పై దాడులు ఆపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు దైవ సేవకుల వినతిని జిల్లా అధికారులకి తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం పాస్టర్స్ ఫెలోషిప్ దైవ సేవకులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చందోలు ఎస్సైగా ఎం.వెంకటశివకుమార్



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్ : చందోలు పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎం వెంకట శివ కుమార్ పిట్టలవాని పాలెం, ఖాజీపాలెం గ్రామాలలో సందర్శించి గ్రామంలో నీ ప్రజలతో మమేకమై వారితో మాట్లాడారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని అలా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ క్రైమ్ ఎక్కువగా జరుగుతున్నందున అనుమానిత వ్యక్తులు వచ్చే లింకులను అపరిచితుల వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్టూడెంట్స్ కి స్కూల్స్ కాలేజెస్ సెలవులు ఇచ్చినందున పిల్లలను ఇంటి వద్దనే ఉంచుతూ వారు ఎటువంటి ఆ సాంఘిక కార్యక్రమాలు చేయకుండా చూడాలని ఎండాకాలం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తిక్కలవానిపాలెం మండల ప్రజలను ఉద్దేశించి అవగాహన కల్పించారు.

## బిఇసిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్, చీరాల అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ అనుసంధానంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం సోమవారం కళాశాల లో నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ చీఫ్ గైనకాలజిస్ట్ డాక్టర్ నిరుపమ మాట్లాడుతూ మనిషి శారీరకంగానూ మానసికంగానూ సామాజికంగానూ ఆర్థికంగానూ హాయిగా జీవించడానికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు అధిక ఒత్తిడికి గురవుతున్నారని అందువలన బిపి ,షుగర్, గ్యాస్ మరియు స్త్రీల సమస్యలు తదితర రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్నారని కావున ఒత్తిడిని అధిగమించి ప్రతి విద్యార్థి ఆరోగ్యం కాపాడుకొనవలెనని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి భారత వైద్య పరిశోధన మండలి సూచించిన ఆరోగ్య చిట్కాలను ఎలా పాటించాలి అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ రమాదేవి మాట్లాడుతూ ఆరోగ్యం ఉంటేనే ఏ పనైనా మనసుపెట్టి చేయగలుగుతాం




అని , అలాంటి సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం కావాలి అంటే చక్కటి పోషకాహారం తీసుకోవడం తో పాటు వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె రాజేంద్ర మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ తరఫున విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు పలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించుతున్నామని తెలిపారు. బాలికల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై .శృతి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అందుకు విద్యార్థులు ఆరోగ్యం నందు తగిన శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమమునకు విద్యార్థులు అధ్యాపకులు, అధ్యాపకేతర పాల్గొన్నారు.


## స్వామివారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు పూర్తి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 8వ తారీకు నుండి 14 వ తారీకు వరకు ఆరు రోజులు పాటు అత్యంత వైభవపేతంగా స్వామివారి కళ్యాణ మహోత్సవములు ఘనంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేసి ఉన్నామని, తొలి రోజు స్వామివారిని పెళ్లి కుమారుని చేయుట, రెండవ రోజు అంకురారోపణము ధ్వజారోహణము, నెమలివాహన ఉత్సవము, మూడవరోజు హంస వాహనోత్సవం, నాల్గవ రోజు సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు ఉత్సవము, రాత్రి 8 గంటలకు కళ్యాణ మహోత్సవములు 5వ రోజు సాయంత్రం రథోత్సవము 6వ రోజు ధ్వజ అవరోహణ వంటి కార్యక్రమాలు వైదికపరమైన కార్యక్రమాలు యధావిధిగా జరుపటకు అర్చక బృందం సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతిరోజు కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాలకు భక్తులు విరివిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## వైయస్ రాజశేఖరరెడ్డి అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి

**- వేల్పూరి శ్రీనివాసరావు**




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పది మంది ఐఏఎస్ అధికారులును తన అవి నీతి కోసం జైలు కు పంపి వేల కోట్ల రూపాయలను వైయస్ రాజశేఖర రెడ్డి లూటీ చేశారని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం భట్టిప్రోలు లోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర రెడ్డి అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి గా వైయస్ రాజశేఖర రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో దోపిడీ చేసిన లక్ష కోట్ల అక్రమ ఆస్తులను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఏ.పి.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదుపులపాయ ఎస్టేట్ పేరు మీద దోపిడీ చేసిన 1000 యకరాలు, సిఎం గా సరస్వతీ పవర్ ప్రాజెక్టు పేరుతో గుంటూరు జిల్లా దాచేపల్లిలో 1650 ఎకరాలు,వేల కోట్ల రూపాయల విలువైన బెంగళూరు,హైదరాబాద్, పులివెందుల ప్యాలస్ లు,అక్రమమైన వేల ఎకరాలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు.


## వేసవికాలంలో మజ్జిగ పంపిణీ అభినందనీయం


బాపట్ల మేజర్ న్యూస్ : వేసవికాలంలో జిల్లా నలుమూలల నుంచి బాపట్లకు చేరుకునే ప్రజలకు కలెక్టరేట్ ప్రాంగణ ఆవరణలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ స్నేహితులందరూ కలిసికట్టుగా ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మజ్జిగ సరఫరా చేయడం మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ వేసవి అధికంగా ఉండడం వలన తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో వేసవికాలం అంతవరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్టాండ్,కొత్త బస్టాండ్ జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో మజ్జిగ సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని చెప్పారు. గోపి, జోగి సువర్ణ రాజు,మద్దిబోయిన గోపి,విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, బొగ్గవరపు శివ, పవన్, నరాలశెట్టి నాగరాజు, రాము, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్రానికి రక్షణ కవచం సీఎం చంద్రబాబు

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట - రాజంపల్లి తిరునాళ్లలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి రక్షణ కవచం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కూటమి పాలన లో రాష్ట్రం శరవేగంతో అభివృద్ధి చెందుతుందని, దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాజంపల్లిలో శ్రీ సువర్చాల సమేత శ్రీ ప్రసనంజనేయ స్వామి తిరునాళ్లలో డాక్టర్ లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా మార్చాలానే లక్ష్యంతో పాలన చంద్రబాబు సాగిస్తున్నారని అన్నారు. పి4 అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. దర్శిని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్ట్‌లను తిరిగి ప్రారంభిస్తూ ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజలు మధ్యనే ఉంటూ ఒక సేవకురాలిగా సమస్యలు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించామని, ఇప్పటికే ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. మంగళవారం దొనకొండలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. రాజంపల్లి, కుంచెపల్లి టిడిపి నాయకుడు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు దారం సుబ్బారావు, తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, సానే సుబ్బయ్య, రాజంపల్లి టిడిపి నాయకులు, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.